


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 16.05.2025 | 24 క్యారెట్లు 89,471.00 | కిలో వెండి 1,02,787.00 | 33 °C | సంపుటి:3 | సంచిక:195

www.vishalabharati.com

# భారత సైనికుల పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది

- పాకిస్థాన్ అణు బెదిరింపులకు బెదిరేది లేదు
- పాకిస్థాన్‌లోని అణ్వాయుధాల భద్రతపై అనుమానం
- వాటిపై అంతర్జాతీయ సంస్థల నిఘా అవసరం
- ముష్కరమూకలకు తగిన గుణపాఠం చెప్పాం
- ఆపరేషన్ సిందూర్ విజయంపై సైన్యానికి ప్రశంస
- అమరులైన సైనికులకు నివాళులు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

పాకిస్థాన్ అణు బెదిరింపులకు బెదిరేది లేదని భారత్ స్పష్టం చేసిందని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్‌లో అణ్వాయుధాల భద్రతపై అనుమానం ఉందన్న ఆయన, వాటిపై అంతర్జాతీయ సంస్థల నిఘా అవసరమని తెలిపారు. ఆదేశ పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో ధ్వంసం చేసి ముష్కరమూకలకు భారత్ తగిన గుణపాఠం చెప్పిందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి రక్షణమంత్రి జమ్ముకశ్మీర్‌లో పర్యటించారు. అమరులైన సైనికులకు రాజ్‌నాథ్‌సింగ్ శ్రీనగర్‌లో నివాళులర్పించారు.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సాయుధ దళాల పోరాట సంసిద్ధతపై సమీక్ష సైనిక బలగాలతో ముచ్చటించిన రక్షణమంత్రి, ఆపరేషన్ సిందూర్ విజయంపై సైన్యాన్ని ప్రశంసించారు. సైనిక ఉన్నతాధికారులను కలిసి భద్రతా పరిస్థితిని, సాయుధ దళాల పోరాట సంసిద్ధతను సమీక్షించారు. బాదామీ బాఘ్ కంటోన్మెంట్ వద్ద జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కలిసి

..మిగతా 2 లో



## కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

..మిగతా 2 లో

- గ్రీన్ చానెల్ ద్వారా నిధులిస్తాం
- కాళేశ్వరం సరస్వతి పుష్కరాలను ప్రారంభించిన సీఎం రేవంత్
- సీఎం ఆదేశాలతో సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు
- పుష్కరాలు తన హయాంలో రావడం సంతోషం
- పుష్కరస్నానం చేస్తే ముక్తి లభిస్తుంది

భక్తులకుఇబ్బందులుకలగకుండాటెంట్‌సిటీఏర్పాటుచేశాం



## మణిపూర్‌లో కాల్పులు

- 10మంది మిలిటెంట్లు హతం
- భారీ సంఖ్యలో ఆయుధాలు,మందుగుండు సామగ్రిని స్వాధీనం
- ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది

3 లో



## నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకెళ్లాల్సిందే

- సీఎస్‌తో పాటు కార్యదర్శులు కూడా
- లాంగ్ వీకెండ్ చూసి చెట్ల తొలగింపా..?
- హెచ్‌సీయూలో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో తెలపండి
- పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయండి
- జులై 23కి విచారణను వాయిదా
- కంచ గచ్చబౌలి భూముల వ్యవహారంలో 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు

..మిగతా 2 లో

## రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది

- తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం దుర్మార్గం
- వీర వీరవనితలు పుట్టిన గడ్డపై రాష్ట్ర మహిళలకి అవమానం
- యావత్ మహిళ లోకానికి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్‌గా

..మిగతా 2 లో



## హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పై కేసు

- రాంగ్ రూట్‌లో ప్రయాణం
- ట్రాఫిక్ పోలీసులతో దురుసుగా ప్రవర్తన
- కార్ సీజ్ చేసిన పోలీసులు

2 లో



## మెట్రో రైళ్లలో ఛార్జీలు పెంపు

- కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12
- గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75 కు పెంపు
- రేపటి నుంచే అమలు

2 లో

## ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు అవస్థలు
- విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు
- 8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి
- పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి
- శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయరా ..?
- సీఎంకు లేఖ రాసిన బండి

2 లో



## సీఎం మూర్ఖత్వం

- అధికారులకు శిక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది
- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సీఎం తన తప్పు ఒప్పుకోవాలి
- సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం
- రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంతో పలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం
- గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన తప్పు ఒప్పుకోవాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు.ప్రభుత్వం తరఫున వాదిస్తున్న అడ్వకేట్‌ను సుప్రీంకోర్టు హెచ్చరించింది. కంచ గచ్చిబౌలి అడవుల విధ్వంసానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు అధికారులను జైలుకు పంపించాలా అంటూ హెచ్చరించింది. రేవంత్ రెడ్డి



చేసిన తప్పులకు తెలంగాణ ప్రభుత్వ అధికారులు శిక్ష ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల అధికారులు జైలుకు వెళ్లాల్సి

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
17.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



# హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పై కేసు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:టాలీవుడ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ పై కేసు నమోదైంది. రాంగ్ రూట్లో వెళ్లడమే కాకుండా ట్రాఫిక్ పోలీసులతో దురుసుగా ప్రవర్తించిందినందుకు హీరోపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసుపై గురువారం పోలీసులు విచారణకు హాజరయ్యారు. అవసరం ఉన్నప్పుడు కోర్టు విచారణకు హాజరుకావాలని హీరోకు పోలీసులు సూచించారు. నటుడి కారును సీజ్ చేసి, నోటీసులు ఇచ్చి పంపించారు.జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న బెల్లంకొండ శ్రీనివాస్ తన ఇంటికి వెళ్తున్న సమయంలో రాంగ్ రూట్లో వెళ్లారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అతనిడి అడ్డుకున్నాడు. హీరో ట్రాఫిక్ కానిస్టేబుల్తో దురుస్తుగా ప్రవర్తించడమే కాగా అతనిపై దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో కానిస్టేబుల్ హీరోపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు శ్రీనివాస్ని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నోటీస్ జారీచేసి కారు సీజ్ చేశారు.

# భారత సైనికుల పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసింది

తరువాయి భాగం

భారత్ తుక్కుచేసిన పాక్ డ్రోన్లు, క్షిపణుల శకలాలను పరిశీలించారుతద్వారా దేశ ప్రజలను విడదీయాలని చూశారు' బాదామీ బాఘ్ కంటోన్మెంట్ లో రాజ్ నాథ్ సింగ్ ప్రసంగించారు. పహల్గాంలో మతం అడిగి మరీ పర్యటకులను చంపారనీ తద్వారా దేశ ప్రజలను విడదీయాలని చూశారని తెలిపారు. ముష్కరుల దుశ్చర్యలకు ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రస్థావరాలపై దాడులు చేసి వారిని తుదముట్టించిన భారత సైనికుల పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందని ప్రశంసించారు. ఇకపై ఉగ్ర దాడులను దేశంపై యుద్ధంగానే పరిగణిస్తామని ప్రధాని మోదీ చెప్పారన్న రక్షణమంత్రి, మనం దాడి చేసిన తీరును శత్రువు ఎప్పటికీ మరువదని తెలిపారు. పాకిస్థాన్ అణు బెదిరింపులకు భారత్ భయపడదు. భారత్‌పై అణు దాడి చేస్తామంటూ పాకిస్థాన్ చేసిన బెదిరింపులను యావత్ ప్రపంచం అనేకసార్లు చూసింది. ఇప్పుడు శ్రీనగర్ సాక్షిగా నేను ప్రపంచాన్ని అడగాలనుకుంటున్నాను. ఒక బాధ్యతారహితమైన దుర్మార్గపు దేశపు చేతుల్లో అణ్వాయుధాలు సురక్షితంగా ఉంటాయా ? పాకిస్థాన్ అణ్వాయుధాలను అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను' అని రాజ్నాథ్ చెప్పారు. బాదామీ బాఘ్ కంటోన్మెంట్ వద్ద సైనికులతో కలిసి రాజ్ నాథ్‌సింగ్, ఒమర్ అబ్దుల్లా, మనోజ్ సిన్హా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.



# కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు స్నానమాచరించి సరస్వతి నదికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పుష్కరస్నానం చేస్తే ముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సరస్వతి పుష్కరాలు తన హయాంలో రావడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయని, సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను మోడల్‌గా తీసుకుంటామని ఆయన వివరించారు. రెండు వందల కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి చేస్తామన్నారు. గ్రీన్ చానెల్ ద్వారా నిధులిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలతో సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టెంట్ సిటీ ఏర్పాటు చేశామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి కోసం వందకోట్లు కేటాయించాలని, ఆర్థిక హబ్ గా తీర్చిదిద్దాలని, రామగిరి ఖిల్లాను టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఆంధ్రాను మరిపించేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నదిలో ప్లాస్టిక్ సంచులు వదలొద్దని, వచ్చే 12 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష్మీకటాక్షం కావాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశాన్ని ఆకర్షించేలా పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశారని అన్నారు. సరస్వతి మాత అందరికీ విద్యాబుద్ధులు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో :

ఫీజురీఎంబర్స్మెంట్ బకాయిలపై అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ఏమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని ఆరోపించారు. ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయని లేఖలో పేర్కొన్నారు. అధ్యాపకులకు, సిబ్బందికి జీతభత్యాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేక అవస్థలు పడుతున్నా పట్టించుకోరా? అని లేఖలో బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయని గుర్తు చేశారు. ప్రభుత్వం రీఎంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులకు, కాలేజీ యాజమాన్యాల మధ్య గొడవలై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళుతున్నా పట్టించుకోరా? అని లేఖలో ప్రశ్నించారు. ఫీజు బకాయిలన్నీ వన్ టైం సెటిల్మెంట్ చేస్తామని ఒకసారి, 12 వాయిదాల్లో చెల్లిస్తామని మీరు మాట ఇచ్చిన సంగతి మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరం నుండే విద్యార్థులకు చెల్లించే ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను ఆన్ టైంలోనే చెల్లిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకపోవడంతో ప్రజల్లో మీపై నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. డిగ్రీ కళాశాలలకు నాలుగేళ్లుగా ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు నడపలేక చేతులెత్తేశాయని, ఒక్క శాతవాహన వర్సిటీ పరిధిలోనే పదుల సంఖ్యలో డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, యాజమాన్యాల మనుగడను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపై రాజకీయ రాద్ధాంతం చేయడం తగదని బండి సంజయ్ హితవు పలికారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైనిక్ స్కూల్ను ఏర్పాటు చేయాలని గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. తన విజ్ఞప్తికి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎక్స్ వేదికగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైనిక్ స్కూలు ఏర్పాటు కోసం వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల వైఖరి ఎలా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కలిసి రావాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రానికి సహకరించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా కలిసి రావాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

# నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకెళ్లాల్సిందే

- సీఎస్‌తో పాటు కార్యదర్శులు కూడా
- లాంగ్ వీకెండ్ చూసి చెట్ల తొలగింపా..?
- హెచ్‌సీయూలో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో తెలపండి
- పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయండి
- జులై 23కి విచారణను వాయిదా
- కంచ గచ్చబౌలి భూముల వ్యవహారంలో 'సుప్రీం' కీలక వ్యాఖ్యలు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం కీలక వ్యాఖలు చేసింది. పర్యావరణ నష్టం పూడ్చకపోతే సీఎస్ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించిన ధర్మాసనం హెచ్చరించింది. సీఎస్‌తో పాటు కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని చెప్పింది. పర్యావరణానికి జరిగిన నష్టాన్ని పూడ్చాల్సిందేనని.. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టం చేయాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదేశించింది. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చెట్ల తొలగింపు పనులు చేపట్టారని మరోసారి ధర్మాసనం ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలు స్పష్టంగా చెప్పాలని ఆదేశించింది. కేంద్ర సాధికార సంస్థ నివేదికపై కౌంటర్ దాఖలుకు తెలంగాణ ప్రభుత్వం సమయం కోరింది. ఈ సందర్భంగా విజిల్ బోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని ప్రస్తావించిన న్యాయవాదులు కోర్టు ఎదుట ప్రస్తావించారు. కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేశామన్న న్యాయవాదులు తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌తో కలిసి విచారించడం కుదరదని.. కేసులు కొట్టివేయాలన్న అప్లికేషన్స్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. అవసరమైతే మరో పిటిషన్ వేయాలని కోర్టు సూచించింది. కంచగచ్చబౌలి భూముల వ్యవహారంపై విచారణను జులై 23వ తేదీకి వాయిదా వేసింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది

# సీఎం మూర్ఖత్వం

తరువాయి భాగం

వస్తుంది. వీటన్నింటికీ తాను బాధ్యుడిని కాదని రేవంత్ రెడ్డి తప్పించుకునే అవకాశం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై, కంచె గచ్చిబౌలి వ్యవహారంలో చేసిన తప్పులను ఒప్పుకోవాలి. వందల బుల్డోజర్లతో ధ్వంసం చేసిన కంచె గచ్చిబౌలి అడవులను తిరిగి పునరుద్ధరించాలి. లేకుంటే రేవంత్ రెడ్డికి కోర్టు శిక్షలు తప్పవు. కంచె గచ్చిబౌలి భూములను అమ్మి పది వేల కోట్ల రూపాయల స్కాం చేయడం ముమ్మాటికి అవినీతి, నమ్మక ద్రోహమే. సెలవు దినాల్లో బుల్డోజర్లను పంపి అడవులను ధ్వంసం చేయడం ముమ్మాటికి పర్యావరణ చట్టాల ఉల్లంఘనే. రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్య చర్యల ఫలితంగా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగింది. కంచె గచ్చిబౌలి భూములను ప్రభుత్వం కాపాడాల్సిందే. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తాను సృష్టించిన విధ్వంసానికి, తన బాధ్యతారాహిత్యానికి, చేసిన పది వేల కోట్ల స్కాంకు బాధ్యత వహించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి

- అమలు చేసేవరకూ తమ పోరాటం ఆగదు
- కులగణనలో తెలంగాణ మోడల్ ని అనుసరించాలి
- రాహుల్ గాంధీ డిమాండ్



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

దేశంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ రిజర్వేషన్లు అమలు చేసేవరకూ తమ పోరాటం ఆగదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. కులగణన విషయంలో తెలంగాణ మోడల్ను అనుసరించాలని కేంద్రానికి సూచించారు. బిహార్లోని దర్భంగాలోని ఏర్పాటు చేసిన శిక్షా న్యాయ్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ వ్యవహరిస్తుందని ఆరోపించారు. బిహార్లో అధికారంలో ఉన్న జేడీయూబీజేపీ సర్కార్ పై రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వాన్ని డబుల్ ఇంజిన్ ధోకేబాడ్ సర్కార్ ను అభివర్ణించారు. బిహార్ పోలీసులు తనను నియంత్రించవచ్చని కానీ, తన వెనుక ఉన్న యావత్ దేశ యువతను ఆపలేరని చెప్పారు.

అంతకుముందు దర్భంగాలోని అంబేడ్కర్ హాస్టల్కు వెళ్తున్న రాహుల్ గాంధీని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఉన్న విద్యార్థులతో సమావేశం అయ్యేందుకు వెళ్తుండగా రాహుల్ కాన్వాయ్ను ఆపివేశారు అధికారులు. దీంతో ఆయన కారు దిగి నడుస్తూ అంబేడ్కర్ హాస్టల్ వద్దకు చేరుకున్నారు. రాహుల్ను విద్యార్థులతో కలవకుండా ఎన్డీయే ప్రభుత్వం అడ్డుకుంటుందని సర్కార్కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన తెలిపింది. చివరి నిమిషంలో అనుమతులు రద్దు చేసిందని, ఇదంతా ముందస్తు కుట్ర అని ఆరోపించారు.ఈ క్రమంలోనే ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు రాహుల్. రాష్ట్రంలో మాట్లాడడం కూడా నేరంగా మారిందా అని ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ను ప్రశ్నించారు. ఎన్డీయే నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ ధోకేబాజ్ సర్కార్ అంబేడ్కర్ హాస్టల్లోని దళిత, బలహీన వర్గాల విద్యార్థులను కలవనివ్వట్లేదని అన్నారు. దేశంలో రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తోందని, నియంతృత్వం కాదని చెప్పారు. సామాజిక న్యాయం, విద్యపై జరిగే పోరాటంలో తమ గొంతును ఎవరూ నొక్కలేరని తెలిపారు.



# మెట్రో రైళ్లలో ఛార్జీలు పెంపు

- కనీస ఛార్జీ రూ.10 నుంచి రూ.12
- గరిష్ఠ ఛార్జి రూ.60 నుంచి రూ.75 కు పెంపు
- రేపటి నుంచే అమలు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మెట్రో ఛార్జీలను పెంచుతూ హైదరాబాద్ మెట్రో రైల్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. పెంచిన ఛార్జీలను ఈనెల 17వ తేదీ నుంచి అమలు చేయబోతున్నట్లు స్పష్టం చేసింది. గతంలో ఉన్న కనిష్ఠ టికెట్ ధర రూ. 10 నుంచి రూ.12, గరిష్ఠ టికెట్ ధర రూ. 60 నుంచి రూ. 75గా నిర్ణయించారు. సవరించిన మెట్రో ఛార్జీలను కిలో మీటర్ల వారీగా పెంచుతున్నట్లు మెట్రో అధికారులు ప్రకటించారు. ఛార్జీల సవరణకు ప్రయాణికులు సహకరించాలని హైదరాబాద్ మెట్రో యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. నిర్వహణ భారంగా మారుతోందని, ఛార్జీలు పెంచక తప్పడం లేదని హైదరాబాద్ మెట్రో రెల్ సంస్థ ప్రకటించింది. గత కొంతకాలంగా ఛార్జీలకు, నిర్వహణ వ్యయానికి మధ్య వ్యత్యాసం భారీగా ఉన్నప్పటికీ కొనసాగించామని, ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఛార్జీలను పెంచాల్సి వచ్చిందని తెలిపింది. పెంచిన ఛార్జీలను 17వ తేదీ(శనివారం) నుంచి అమలు చేయబోతున్నట్లు అధికారులు వెల్లడించారు. గతంలో ప్రారంభ ధర రూ.10 ఉండగా దాన్ని రూ.12కు పెంచారు. గతంలో గరిష్ఠ ధర రూ.60 ఉండగా, దాన్ని రూ.75కు పెంచినట్లు యాజమాన్యం పేర్కొంది. ఫేర్ ఫిక్సేషన్ ఛార్జీలు (ఎఫ్ఎస్సీ)లు కిలో మీటర్ల ఆధారంగా పెంచినట్లు అధికారులు తెలిపారు. రెండు కిలో మీటర్ల వరకు రూ.12 ఛార్జీని ఖరారు చేశారు. సవరించిన మెట్రో ఛార్జీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

మొదటి 2 స్టాపుల వరకు రూ.12 ఛార్జి
2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి
4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి
6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి
9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి
12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి
15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి
18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి
21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జి

నిరంతరం తమకు మద్దతుగా నిలుస్తున్న ప్రయాణికులకు మెట్రో యాజమాన్యం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీసులను అందరికీ అందుబాటులో ఉండేలా కొనసాగించడానికి, మరింత నాణ్యతను మెరుగుపర్చడానికి కీలకంగా తోడ్పడనున్న ఈ ఛార్జీల సవరణకు సహకరించాలని కోరింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
17.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి?

విశాలభారతి, స్టేట్ బ్యూరో: బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన సంచలన తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికి గడువు విధించగా రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేకపోవడంతో తీర్పు ఎలా ఇచ్చిందని సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు 14 ప్రశ్నలు అడిగారు. తమిళనాడు శాసనసభ ఆమోదం తెలిపిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని వ్యాఖ్యానించింది. అయితే బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు ఎలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాదు గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ముర్ము సుప్రీంను ప్రశ్నించారు.



## శ్రీ సరస్వతి మాత అనుగ్రహం కోసం లక్ష పలకల స్తూపంలో భాగస్వామ్యం కండి

సూర్యాపేట, విశాలభారతి:

శ్రీ సరస్వతి మాత అనుగ్రహం కొరకు లక్ష పలకల స్తూపం లో భాగస్వామ్యం కావాలని పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామం పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామిజి) తెలిపారు. గురువారం శ్రీ కాళేశ్వర సరస్వతి పుష్కరాల లో పాల్గొని మార్గ మధ్యలో సూర్యాపేట లోని శ్రీ వాసవి మాత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా నివాసం లో విడిది చేశారు. ఈ సందర్భంగా భక్తుల నుద్దేశించి స్వామి మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే పుష్కరం ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనాలన్నారు. కలియుగం లో నామ స్మరణ ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. శ్రీ విద్యాపీఠం శ్రీ శాలిగ్రామ మఠం ట్రస్ట్ వారిచే తెనాలి బుర్రిపాలెం రోడ్డు లోని నూతనంగా ఏర్పాటు చేయబోయే శ్రీ సరస్వతి దేవాలయం లో లక్ష పలకలతో దేశంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ చక్రంతో కూడిన రాతి పలకలను సరస్వతి స్తూపము నిర్మించి ఈ పలకలు నిక్షిప్తం చేయబడునని వెల్లడించారు. విద్యా అభివృద్ధికి, వ్యాపార అభివృద్ధికి భక్తులందరూ లక్ష పలకల పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు స్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. వచ్చిన భక్తులకు సరస్వతీ పుష్కరాల నుండి తెచ్చిన జలమును భక్తుల శిరస్సుపై చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు ఈగ దయాకర్ గుప్తా,విజయ లక్ష్మి దంపతులు భక్తులు మిర్యాల శివకుమార్, గోపారపు రాజు, బోనగిరి విజయకుమార్, బెలిదే అంజయ్య, బొల్లం రమేష్ ,కలకోటి నరసయ్య,గుండా శ్రీనివాసు, తేడ్ల ప్రభాకర్,సత్తయ్య, మిర్యాల కవిత,తెడ్ల పల్లవి, ఇమ్మడి పద్మ, హనుమాండ్ల పుష్ప, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం దామోదర్ రెడ్డి కుటుంబం

- సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది.
- అధిష్టానం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయం చేస్తుంది.
- కార్యకర్తల బలమే మా బలం.

సూర్యాపేట, విశాలభారతి:

కార్యకర్తల కోసం త్యాగాలు చేసిన కుటుంబం రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని మహబూబాద్ ఎమ్మెల్యే, సూర్యాపేట నియోజక వర్గ పరిశీలకులు భూక్యా మురళి నాయక్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న అధ్యక్షతన సూర్యాపేట,చివ్వేంల మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కార్యకర్తలందరి కుటుంబాల్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడం కొరకె అధిష్టానం ఈ సమావేశం నిర్వహించాలని ఆదేశాలిచ్చారన్నారు. మండల, గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీలో నిలబడాలని అనుకునే కార్యకర్తలు అప్లికేషన్ ఫారం పూర్తి చేసి అందజేయాలన్నారు. నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈరోజు వరకు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని నిలబడ్డ కార్యకర్తలకు అధిష్టానం పదవులు ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడానికే విస్తృతస్థాయి సమావేశం నిర్వహించామన్నారు.1984 నుండి రాజకీయాల్లో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉన్నారని, వారి గురించి మాట్లాడే స్థాయి నాది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, ఎలిమినేటి అభినయ్, తిరుమల ప్రగడ అనురాధ, చింతమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

- వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ.

సూర్యాపేట,విశాలభారతి:

పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ళ కృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద వాసవి యూత్ క్లబ్, వాసవి క్లబ్, భానుపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పండుగ నుండి 104 రోజుల పాటు జరిగే అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పట్టణానికి వచ్చే పేదల కోసం వారి ఆకలిని దహర్తిని తీర్చడం కోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు 1500 మందికి మజ్జిగ, 600 మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, శ్రీరంగం రాము, జెడ్ సి యామా సంతోష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుమ్మడవెల్లి కృష్ణమూర్తి మైలారపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం శోభయాత్ర

సూర్యాపేట,విశాలభారతి:

ఈనెల 18 నుండి 22 వరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో జరుగు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల లోభాగంగా గురువారం హనుమాన్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన రథంపై ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవాలయం నుండి సూర్యాపేట పట్టణ పురవీధుల గుండా శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మహిళా కోలాట బృందాలచే ఈ శోభాయాత్రను ఘనంగా నిర్వహించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని నీళ్లు ఆరబోసి హారతులు పట్టి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు, అర్చకులు ధరూరీ శ్రీ రామానుజ చార్యులు, ధరూరీ శ్రీధర ఆచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు, గోపారపు రాజు, పబ్బా రామ మూర్తి,కొత్త వెంకటేశ్వర్లు, తన్నీరు వాసుదేవ్, తోట లచ్చయ్య, కొత్త రజని, కుక్కడపు కృష్ణమూర్తి, కే .దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## మణిపూర్ లో కాల్పులు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మణిపూర్‌లో మరోసారి కాల్పుపు కలకలం రేపాయి. చందేల్ జిల్లాలో బుధవారం రాత్రి అసోం రైఫిల్స్ జరిపిన ఆపరేషన్‌లో కనీసం 10మంది మిలిటెంట్లు మరణించారని అధికారులు తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇండోమయన్మార్ సరిహద్దు చందేల్ జిల్లా ఖెంగ్‌జోయ్ తహసీల్, న్యూ సమతాల్ గ్రామం సమీపంలో మిలిటెంట్ల కదలికలపై సమాచారం అందిందని అధికారులు పేర్కొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో 10మంది మిలిటెంట్లు మృతిచెందినట్లు వెల్లడించారు. వారి నుంచి భారీ సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్మీ ఈస్టర్న్ కమాండ్ ఎక్స్‌లో పోస్టు చేసింది.

ఇదిలా ఉండగా, మణిపుర్లోని ఉఖ్రుల్ జిల్లాలో వచ్చే వారం నుంచి ఐదు రోజుల పండుగ జరగనుంది. ఈ సందర్భంగా కుకీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి మైతేయిలు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. దీనిపై ఏదైనా ఉల్లంఘన ఉద్దేశపూర్వకంగా పరిగణిస్తామని చెప్పారు. ఆ తర్వాత జరగే పరిణామాలకు వ్యక్తులే పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ మేరకు కుకీ జో విలేజ్ వలంటీర్ ఈస్టర్న్ జోన్ ఓ ప్రకటన జారీ చేసింది. ఉఖ్రుల్లో జరిగే శిరుయ్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి చేరుకుంటారు. మెయితైలు ఎక్కువగా ఉన్న ఇంఫాల్ నుంచి ఉఖ్రుల్‌కు వెళ్లే మార్గంలో కుకీలు ఎక్కువగా ఉన్న కొన్ని గ్రామాల గుండా వెళ్లాలి. కాగా, ఉఖ్రుల్లో నాగా గిరిజనులు ఎక్కువగా ఉన్నారు.అయితే ఈ హెచ్చరికను తంగ్ఖుల్ నాగ సామాజిక కార్యకర్త అసంగ్ కాషర్ ఖండించారు. ఇది మణిపుర్‌లోని ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా ఒక సవాలు అని, దీనివల్ల వారు (కుకీలు) శాంతికి వ్యతిరేకంగా ఉన్నారని అర్థమవుతోందన్నారు. మరోవైపు, మణిపుర్లో జాతుల మధ్య వైరం కొనసాగుతోంది. మే 2023 నుంచి జరిగిన జాతి ఘర్షణల వల్ల దాదాపు 260మంది మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.






## ఘనంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిర విజయోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారిణి మారేపల్లి సునీతారాణి

విశాలభారతి,భీమదేవరపల్లి :

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తకొండలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు ఘనంగా ముగిశాయి. విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ శిబిరాలు విద్యా, వ్యక్తిత్వ వికాసంలో కీలక పాత్ర పోషించాయని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి యం. సునీత రాణి మాట్లాడుతూ, ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐఏయువైయస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సంస్థ వ్యవస్థాపకులు ఎస్పీ మాస్ట్రో మార్గదర్శకత్వంలో విద్యార్థులకు ఉచిత ధృవపత్రాలను అందజేశారు. ఐఏయువైయస్ఏ సేవలను గుర్తించి వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ వేడుకలో సంస్థ కోర్ టీమ్ సభ్యులు హుస్సేన్ బాషా, వంశీ, సుష్మా, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్, శ్రీనివాస్, సిసింద్రీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది

తరువాయిభాగం



స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది.తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క - సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన,అవమానకరమైన,అత్యంత హీనమైన చర్య..యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని ఎమ్మెల్యే సబిత హెచ్చరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
17.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఏపీలో నైరుతి రుతుపవనాల ఎంట్రీపై ఐఎండీ అంచనా ఇదే!

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) చల్లని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ముందే ప్రవేశించనున్నాయి. సాధారణ తేదీ అయిన జూన్ 4 కంటే నాలుగు నుంచి ఐదు రోజుల ముందే ప్రవేశించే అవకాశాలున్నాయని ఐఎండీ తాజా అంచనాల్లో వెల్లడించింది. దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, మాల్దీవులు, కన్యాకుమారి సహా దక్షిణ, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలో రుతుపవనాల విస్తరణకు అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపింది.అయితే, కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన తర్వాతే ఆంధ్రప్రదేశ్‌లోకి వాటి రాకపై స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు. సాధారణంగా కేరళను జూన్ 1న తాకే నైరుతి, ఈ ఏడాది మే 27నే ప్రవేశించవచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది. భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాల అధికారిక ప్రవేశాన్ని కేరళ రాకతోనే పరిగణిస్తారు. ఐఎండీ అమరావతి శాస్త్రవేత్త డాక్టర్ సగిలి కరుణాసాగర్ మాట్లాడుతూ, "కేరళలో మే 27న రుతుపవనాలు ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నాం. దీనికి నాలుగు రోజులు అటూఇటూగా ఉండవచ్చు. ఈ అంచనా ప్రకారం, తుపాను ఆవర్తనాలు లేదా ఇతర వాతావరణ వ్యవస్థల అంతరాయాలు లేకపోతే, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ముందస్తుగానే రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉంది. మే 16న జారీ చేయనున్న మా దీర్ఘకాలిక వాతావరణ సూచనలో దీనిపై పూర్తి స్పష్టత వస్తుంది" అని వివరించారు.



# రోడ్డును కబ్జాకు గురికాకుండా కాపాడండి

- మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మేడిపల్లి ఒకటో వార్డు సాయి నగర్ కాలనీలో గత 30 సంవత్సరాల నుండి రోడ్డు ఉంది ఆ రోడ్డు కబ్జాకు గురైతుందని తెలిసి ఆ ప్రాంతానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో వార్డు కంటెస్టెడ్ కార్పోరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి మజార్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల నాగరాజు విచ్చేశారు . అక్కడ జరుగుతున్న కబ్జా గురించి వివరాలు కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు ఆ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ వారు వేసిన డ్రైనేజీ పైపులైను కరెంటు లైన్ మరియు వాటర్ లైన్ ఉందని నిత్యం ఆరడుగుల సుమారు 100 కుటుంబాలు ప్రయాణం కొనసాగిస్తారని ఈ రోడ్డును చూసి కాలనీలో అపార్ట్మెంట్లు నిర్మించారని రోడ్డు కబ్జా కు గురికాకుండా అక్రమంగా రోడ్డుకు అడ్డం గా నిర్మించిన బేస్మెంట్ మరియు కాంపౌండ్ వాల్ తొలగించి ఇచ్చిన పర్మిషన్ క్యాన్సల్ చేసి కాలనీవాసుల రాకపోవులకు ఇబ్బంది లేకుండా చేసి సాయి నగర్ కాలనీవాసులకు న్యాయం చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు.

# యుజిడి డ్రైనేజ్ అభివృద్ధి పనులను ప్రారంభం

- కార్పొరేటర్లు కొప్పల నర్సింహ్మా రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**



ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ ఫేస్ 2తోపాటు ఎల్లారెడ్డి కాలనీ లో సుమారు 25.00 లక్షల వ్యయంతో UGD డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి,హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ దాదాపు 10 నుండి 15 సంవత్సరాలుగా ఏర్పడుతున్న డ్రైనేజీ లైన్ల సమస్యను ఎన్నో నెలల క్రితం ఎస్టిమేషన్ వేయించిన పనులు ప్రారంభించేందుకు పలుమార్లు టెండర్ క్యాన్సిల్ కావడం జరుగుతున్నాడంతో మళ్లీ స్వయంగా జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఐఏఎస్ ల దగ్గరికి వెళ్లి సమస్యను వివరించి జి ఎం శ్రీనివాస్ రెడ్డి కి చెప్పించడంతో మళ్లీ టెండర్ వేయించి పనులు ప్రారంభించడం ఎన్నో రోజులనుంచిన్న సమస్య పరిష్కరించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. అదేవిధంగా కాలనీలో ఇంకా పెండింగ్లో సీ.సీ రోడ్డు మరియు ఇతర సమస్యలను తొందర్లోనే దశలవారీగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ,కాలనీ అధ్యక్షులు కళ్లెం శంకర్ రెడ్డి,రుక్మా రెడ్డి,జట్ట మహేష్,పి.కొండల్ రెడ్డి, వెంకటరామి రెడ్డి,మేకల.రమణ రెడ్డి, ప్రముక రెడ్డి,శ్రీనివాస్,సోమ్ రెడ్డి, నక్క రాజేష్,రంగ రెడ్డి,రవీందర్ రెడ్డి,మల్లారెడ్డి మరయు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# దేశవ్యాప్త సార్వతిక సమ్మెని విజయవంతం చేయండి

- కరపత్రం ఆవిష్కరించిన జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులు
- జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

మే 20న దేశవ్యాప్త సార్వతిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండిని జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య అన్నారు. గురువారం సమ్మె సంబంధిత కరపత్రాలను జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్మికులను పర్మినెంట్ చేయాలి లేదా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా విడివిని నిర్ణయించాలి జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాన్ని పర్మినెంట్ చేసే లోపు 26,000 చెల్లించాలి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చెయ్యాలని, జిహెచ్ఎంసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి,జిహెచ్ఎంసి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లెపాక వీరయ్య, మత్స్య కార్మిక సంఘం నాయకులు సిహెచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బండారి రాజిరెడ్డి సేవలు మరువలేనిది


**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,విశాలభారతి:**

ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్రమ్మ పూరి కాలనీ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హమాలీ శ్రీనివాస్ రెడ్డి సంఘం నాయకులు కాసం రాజిరెడ్డి,ధర్మారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరేసుకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**పెద్ద అంబర్పేట్,విశాలభారతి:**



కుంట్లూరు గ్రామ నర్సరీ గౌరెల్లి రోడ్డు ప్రక్కన గుర్తుతెలియని వ్యక్తి వేప చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుంట్లూరు గ్రామ నర్సరీ గౌరెల్లి రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి వేప చెట్టుకు 45 సంవత్సరాలు కలిగిన ఒక వ్యక్తి టవల్ తో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి గమనించగా అతను అప్పటికే చనిపోయి ఉన్నట్లు తెలిసిందని అతను ఎరుపు రంగు టీ షర్టు మరియు నలుపు రంగు నెక్కరు వేసుకొని ఉన్నాడని అతని వివరాలు తెలిసినవారు హయత్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్ 8712662286 నీ సంప్రదించాలని తెలిపారు.

# శ్రీవీరభద్ర స్వామి ఆలయంలో ఆభరణాల చోరీ

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



అబ్దుల్లాపూర్మెట్ మండల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి వీరభద్ర స్వామి ఆలయంలో బంగారు వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బలిజగూడ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఎప్పటిలాగే పూజారి బుధవారం సాయంత్రం 6:30 నిమిషాలకు ఆలయానికి తాళం వేసి తన ఇంటికి వెళ్ళారు. గురువారం తెల్లవారు జామున నాలుగు నుండి ఐదు గంటల సమయంలో బలిజిగూడ గ్రామానికి చెందిన నరసింహ ఫోన్ చేసి ఆలయ తలుపులు తెరిచి ఉన్నాయని తెలియజేయడం జరిగిందని దీంతో పూజారి చూడగా స్వామివారి బంగారు వెండి ఆభరణాలు కనిపించకుండా పోవడంతో పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేశారు.ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రహించిన పోలీసులు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




# పార్కింగ్ చేసే కార్లలో పిల్లలు ఎక్కకుండా చూడాలి

- ఆదమరిస్తే అంతే, చిన్నారులు జరభద్రం
- జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట,విశాలభారతి:**

వేసవి కాలంలో పార్క్ చేసిన వాహనాల్లోకి అనుకోకుండా వెళ్ళిన పిల్లలు తీవ్రమైన వేడిమి వల్ల ఊపిరాడక మృతి చెందుతున్న సంఘటనలు చాలా చోట్ల ఇటీవల నమోదైనాయని, ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాగ్రత్తలు పాటిస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా విలువైన చిన్నారుల ప్రాణాలను రక్షించగలమని ఎస్పి అన్నారు. వాహనాన్ని లాక్ చేయకముందు వాహనంలో ఎవరైనా ఉన్నారా లేరా.. అని పూర్తిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు. ముందు, వెనుక సీట్లను గమనించి పరిశీలించుకోవాలని, పార్క్ చేసే వాహనంలో లేదా వాహనం చుట్టుపక్కల పిల్లలను ఒంటరిగా వదిలివెళ్ళకూడదని తెలిపారు. వాహన తాళాలను పిల్లలకు అందుబాటులో ఉంచకూడదని, అనుకోకుండా వాహనంలోకి వెళ్లి చిక్కుకుపోయే ప్రమాదం ఉందని గమనించాలని పేర్కొన్నారు. వాహనాలు ఆడుకునే ప్రదేశాలు కాదని పిల్లలకు స్పష్టంగా అర్థమయ్యేలా తెలియజేయాలని,

వాహనాల్లో ఒంటరిగా ప్రవేశించరాదని వారికి అర్థమయ్యేలా వివరించి చెప్పాలని వెల్లడించారు.రియర్ సీట్ రిమైండర్, "చైల్డ్ డిటెక్షన్ అలర్ట్" వంటి భద్రతా పరికరాలను వాహనాల్లో అమర్చాలని, వాహనాల విండోలకు బ్లాక్ ఫిల్ములు లేదా అధిక టింటింగ్ ఉపయోగించరాదని తెలిపారు. వాహనంలో ఎవరైనా ఉంటే గుర్తించలేని ప్రమాదం ఉందని,వాహనం వాడకంలో లేకపోయినప్పటికీ డోర్లు, విండోలను పూర్తిగా మూసి లాక్ చేయాలన్నారు. పిల్లలు కనిపించకుండా పోతే, వాహనాల్లో, సమీప వాహనాల్లో పరిశీలించాలని తెలిపారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవ పూజాలో ఎంపీ చామల

**ఎల్బీనగర్, విశాలభారతి;**

మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి 12వ వార్షికోత్సవం, శాంతి కళ్యాణ మహోత్సవాలు కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తో పాటు మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తో కలిసి ఆలయంలో అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు పాల్గొన్నారు. అనంతరం దేవాలయం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో పెద్ద ఎత్తున వివిధ కాలనీల వాసులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ఆశ్రమ ప్రధాన అర్చకులు,ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు,కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు,స్థానిక కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి సేవలో పాల్గొనడం జరిగిందని తెలిపారు

# నాణ్యతే మా నిష్ఠ - భద్రతే ప్రాధాన్యం

- అంబుజా గ్యాస్ 36వ వార్షికోత్సవ సందర్భంగా మేనేజింగ్ పార్టనర్ పి.వి. మదన్ మోహన్

**విశాలభారతి,హుజురాబాద్:**




గ్యాస్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాల్సిన అవసరం ఉందని అంబుజా గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ పి.వి. మదన్ మోహన్ అన్నారు. హుజురాబాద్‌లో జరిగిన అంబుజా గ్యాస్ 36వ వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ, 1989లో ప్రారంభమైన సంస్థ ప్రస్తుతం 26 వేల కస్టమర్లకు సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. గ్యాస్ ప్రమాదాలు నివారించేందుకు భద్రతా తనిఖీలు, బేసిక్ సేఫ్టీ చెక్‌లు నిర్వహించామన్నారు. కస్టమర్లు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, నాణ్యమైన రబ్బరు ట్యూబులు వినియోగించాలని సూచించారు. ఓటీపీ విధానం ద్వారా సిలిండర్ డెలివరీ అమలులో ఉందని, రీఫిల్ కోసం 8454955555 నంబర్‌కి వాట్సాప్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. సిబ్బందిని సత్కరించారు .ఈ కార్యక్రమలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ కస్టమర్లు గోపాల్ రెడ్డి, కరాటే రమేశ్, సుధాకర్ రెడ్డి స్టాఫ్ పవన్, శరత్, భరత్, భరత్ రెడ్డి, సరిత సీనియర్ డెలివరీ సిబ్బంది కనుకయ్య, భాస్కర్, సురేశ్, ప్రభు, దామోదర్, ప్రశాంత్, కుమార్, సాగర్, నర్సయ్య,రాంబాబు, శ్రీను, రాజు, హరిశ్, కమలాకర్, అనీల్, సురేశ్, ప్రేమ్, చిన్న సమ్మయ్య, పాల్గొన్నారు

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
17.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్

విశాలభారతి,స్టేట్ బ్యూరో: బిల్లుల క్లియరెన్స్ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. దాన్ని ప్రశ్నిస్తూ గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టును ప్రశ్నించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద ఆమె సుప్రీంను వివరణ కోరారు. సుప్రీంను వివరణ కోరిన అంశంపై తమిళనాడు సీఎం స్టాలిన్ స్పదించారు. ఆ రిఫరెన్స్‌ను ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమిళనాడు గవర్నర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తప్పదోవ పట్టించినట్లు అవుతుందని సీఎం స్టాలిన్ వెల్లడించారు. బీజేపీ ఆదేశాల ప్రకారమే తమిళనాడు గవర్నర్ తమ రాష్ట్ర బిల్లులను ఆపినట్లు స్టాలిన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏజెండ్లు అయిన గవర్నర్ల ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను బలహీన పరిచే ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు నాన్ బీజేపీ రాష్ట్రాలు ఒక్కటి కావాలని ఆయన కోరారు. రాష్ట్రపతి ముర్ము చేసిన రిఫరెన్స్‌కు సమాధానం ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ బిల్లుకు ఆమోదం ఆలస్యం అయితే, అప్పుడు ఆ బిల్లులకు ఓకే చెప్పినట్లేనా అని ఆమె సుప్రీంను ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలతో కూడిన లేఖను రాష్ట్రపతి పంపారు




## చికెన్ బిర్యానిలో బల్లి

- ఇబ్రహీంపట్నం మెహ్ ఫిల్ రెస్టారెంట్ లో ఘటన
- బల్లి మంచిగా ఫ్రై అయ్యింది తిను అంటూ హోటల్ యజమాని అహంకార దోరణి
- బిర్యాని తిన్న కస్టమర్లను ప్రభుత్వ దవాఖానకు తరలింపు
- చర్యలు తీసుకోవడంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు విఫలం

ఇబ్రహీంపట్నం,విశాలభారతి: రెస్టారెంట్ లో చికెన్ బిర్యానీ ఆర్డర్ చేసి, తింటుండగా అందులో చనిపోయిన బల్లి కనిపించడంతో కస్టమర్ షాక్ కి గురయ్యారు. బాధితుడు శేరిగూడ కి చెందిన గుజ్జా కృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మున్సిపాలిటీ లోని మెహ్ ఫిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో చికెన్ బిర్యాని ఆర్డర్ చేసుకుని తింటుండగా అందులో చనిపోయిన బల్లి కనిపించింది.వెంటనే నోట్లో ఉన్న బిర్యాని వాంతికి చేసుకున్నాడు. బల్లిని చూపిస్తూ ఇదేమిటని మెహ్ ఫిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ యజమానిని నిలదీయడంతో అది మంచిగా ఫ్రై అయింది, తిను అంటూ అహంకారంగా ప్రవర్తించారని, దీంతో ఆగ్రహానికి గురైనా బాధితుడు పోలీసులకు 100 డయల్ చేయగా పోలీసులు మేనేజర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. బిర్యానీ తిన్న బాధితులు ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో టెస్ట్ లు చేయించుకుంటున్నారు.ఇలాంటి ఘటనలు ఇబ్రహీంపట్నంలో చాలా వరకు జరిగాయి. ఇటీవలే రాఘవేంద్ర ఉడిపి హోటల్ లో దోశలో బొద్దింక వచ్చిన ఘటన మరవకముందే మళ్ళీ ఇది పునరావృతం అయ్యింది.ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## జోరుగా హుషారుగా సమ్మర్ క్యాంపు ..

- వేసవి శిక్షణ శిబిరానికి విశేషస్పందన
- నందివనపర్తి లో చిన్నారులకు ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపు
- వాలీబాల్ కోచ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా హాజరవుతున్న చిన్నారులు





ఇబ్రహీంపట్నం,విశాలభారతి: యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఎన్ఎస్ఎన్ఐఎస్ (నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్) వాలీబాల్ కోచ్ అండేకర్ శంకర్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరానికి విశేష ఆదరణ లభిస్తుంది. చిన్నారులు ఈ సమ్మర్ క్యాంపు లో జోరుగా హుషారుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కోచ్ శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడాకారులకు కొదువ లేదన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువను పెంచుకుని జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. విద్యార్థులు ఎంచుకున్న క్రీడలో వారికి శిక్షణ నిచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడుతాయని అన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న క్రీడ ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి రుసుము చెల్లించనక్కర్లేదని తెలిపారు. మండలంలోని గ్రామాలు తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ సమ్మర్ క్యాంపుకు పంపించి దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనే విద్యార్థులు +9199633 54430 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

**విద్యార్థుల్లో జోష్..**

వేసవి క్రీడా శిబిరాలు అనగానే పిల్లలకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఇప్పటివరకు వారిలో ఉన్న నిరాశ నిస్పృహలన్నీ తొలగిపోయాయి. పాఠశాలలో ట్యాబ్‌లు, ఇంట్లో టీవీలతో గడిపిన విద్యార్థులు వేసవి సెలవులు నూతనోత్సాహం నింపాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా, ఎలాంటి రుసుము లేకుండా శిక్షణ ఇస్తున్నారు. దీంతో నందివనపర్తి జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ క్రీమైదానం సందడిగా మారింది. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 7గంటల వరకు ఎండ తీవ్రత లేని సమయాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో క్రీడల జోష్ నెలకొంది. ఉల్లాసంగా.. ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని శిక్షణ తీసుకుంటున్నారు.



## శివయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కాంగ్రెస్ నేత నీలం మధు వివాహ వార్షికోత్సవం
- శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నీలం దంపతులు
- వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు



పటాన్ చెరు,విశాలభారతి ఆ శివయ్య కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం తమ 21వ సంవత్సర పెళ్ళి రోజును పురస్కరించుకొని నీలం మధు దంపతులు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులచే వేదఆశీర్వచనం అందుకున్నారు,

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ శివుని ఆరాధనతో ఆ శివుడి కృపాకటక్షలు లభిస్తాయన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ఫార్మాసిటీ రైతులు వర్షా కాలం పంటలు సాగుచేయొద్దు

- అధికారులు ఆదేశాలు ఇవ్వడంపై "ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ" మండిపాటు
- కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఫెన్సింగ్ పనులు చేయిస్తున్నారని రైతుల ఆరోపణ
- ఫార్మా బాధితులకు న్యాయం చేయాలని నాలుగు గ్రామాల రైతుల వేడుకోలు




ఇబ్రహీంపట్నం,విశాలభారతి: రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మేడిపల్లి నక్కర్త , తాటిపర్తి , నానక్ నగర్, కుర్మిద్ద ఫార్మాసిటీ భూ బాధిత రైతులకు పునరావాస చర్యలు చేపట్టకుండానే భూముల్లో వర్షాకాలం సీజన్ (2025) పంటలు సాగు చేయవద్దని సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వడంపై ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతులు మండిపడ్డారు. పునరావాస చర్యల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతుల అన్ని డిమాండ్లను నెరవేర్చకపోగా కనీసం ప్లాట్లు ఇస్తామని చెప్పి ప్లాట్లు కేటాయించకుండా అధికారులు పలుమార్లు ఇచ్చిన హామీని విస్మరిస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఫార్మా గ్రామాల్లో వర్షాకాలం పంటలు వేయొద్దని నిబంధనలు పాటించకపోతే నేరం అవుతుందని కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారని ఆదేశాలు లిఖిత పూర్వకంగా ఉంటేనే చెల్లుబాటు అవుతుందని ఆదేశాలను విమర్శిస్తున్నారు. రైతుల్ని భయాందోళనకు గురిచేసి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆర్డర్ ప్రతులు ఏవి చూపకుండా రైతుల భూములకు ఫెన్సింగ్ పనులు చేపట్టారన్నారు. మరోవైపు ఫార్మాసిటీ నాలుగు గ్రామాల్లో భూ సేకరణ ద్వారా భూమిని స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు నుండి స్టే ఉండగా కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఫెన్సింగ్ వేయడం కోర్టును ధిక్కరించడమే అని విమర్శించారు. కోర్టు ఆదేశాలని దిక్కరిస్తూ పంటలు సాగు చేయొద్దని ఆదేశించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. వ్యవసాయ అధికారులు ఆదేశాలు ఇవ్వటం చట్ట వ్యతిరేకమని వారు ఇచ్చిన ఆదేశాలని పాటించకపోతే అది నేరం అవుతుందనటం హాస్యాస్పదమన్నారు. తప్పుడు ఆదేశాలు ఇవ్వడం మానుకోవాలని వాట్సాప్ గ్రూపులో ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో కోర్టు ధిక్కార నేరం కింద చట్టం చర్యలు చేపట్టనుందని అన్నారు.



## బొల్లారంను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నాం

- రూ.15 కోట్లతో గల్లి గల్లికి సిసి రోడ్లు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు,విశాలభారతి పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు.. అంతర్గత మురుగు నీటి కాలువలు.. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ దళితుల భూ సమస్యపై పరిష్కరించండి

- సీఎంను కలిసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



బోడుప్పల్, విశాలభారతి: బోడుప్పల్ నగర మాజీ మేయర్ ఆద్వర్యంలో బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలసి చర్చించారు.దీనికి వెంటనే సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా మాజీ మేయర్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది. దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు. దీనితో పాటు బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు పెంచాలి

- ఓయూలో ఉద్యోగుల ర్యాలీ




విశాలభారతి,ఓయూ:- గత 2030 సంవత్సరాలుగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఒకే పనిభారాన్ని పంచుకుంటున్నారని కాంట్రాక్టు ఉద్యోగులు అన్నారు. ప్రత్యేక తెలంగాణలో మెరుగైన భవిష్యత్తు ఉంటుందని నమ్మి ఈ ఉద్యోగులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తీవ్రంగా పాల్గొన్నారని తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఓయూ బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగుల ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల నుండి పరిపాలనా భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. 2014 ఎన్నికల సమయంలో కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ రాష్ట్రంలోని అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చింది. కానీ దాని ప్రకారం. ఉస్మానియా కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ క్రమబద్ధీకరణ నిరాకరించబడిందని, తెలంగాణ ఏర్పడినప్పటి నుండి 11 సంవత్సరాలుగా ఉద్యోగులు సరిపోని జీతాలతో బాధపడుతున్నారని, మరియు వారి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విశ్వవిద్యాలయ సేవలో ఉన్నారు మరియు సరిపోని జీతాలతో బాధపడుతున్నారని,గత నాలుగు సంవత్సరాలుగా మాకు ఎటువంటి జీతాల పెంపుదల లేదన్నారు.కనీసం ఇప్పుడైనా తమ జీవితాలు కొంచెం మెరుగ్గా ఉండేలా మరియు జీవితంలో తమ అవసరాలను తీర్చుకునేలా తమను టైమ్ స్కేల్ ఉద్యోగులుగా చేయాలని ఉద్యోగులు ఇప్పుడు ప్రభుత్వాన్ని మరియు విశ్వవిద్యాలయ అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులు భారీగా తరలివచ్చారు.

### కాల్పుల విరమణపై కీలక నిర్ణయం తీసుకున్న భారత్-పాక్

భారతదేశం, పాకిస్థాన్ మధ్య సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సరిహద్దుల వెంబడి పరస్పర సైనిక చర్యలను నిలిపివేస్తూ ఇటీవల కుదిరిన ఒప్పందాన్ని పొడిగించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు రెండు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) స్థాయి అధికారుల మధ్య అవగాహన కుదిరింది. మే 10వ తేదీన ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు సరిహద్దుల్లో కాల్పుల విరమణ అమలవుతోంది. తాజాగా, ఈ ఒప్పందాన్ని మరింత కాలం కొనసాగించాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇరు దేశాల మధ్య విశ్వాసం పెంపొందించే చర్యలను కొనసాగించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# సిఐటియు ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ

- ర్యాలీలో పాల్గొన్న కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం

**చౌటుప్పల్, విశాలభారతి:** మే 20 న జరిగే జాతీయ కార్మిక సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. మండలంలోని మల్కాపురం గ్రామ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని దేవుని గుడి నుండి ఇండస్ట్రియల్ పార్క్ మీదుగా పారిశ్రామిక ప్రాంతంలో ట్రాక్టర్స్ తో , మినీ గూడ్స్ తో మే 20 సమ్మె జయప్రదం చేయాలని ,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ట్రాక్టర్ ర్యాలీని ట్రాన్స్ పోర్ట్ యూనియన్ కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం , యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా కలిసి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలు అమలుచేస్తున్నదని విమర్శించారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్నాడని ,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియుతో పాటు జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు మే20 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ( సిఐటియు )జిల్లా అధ్యక్షులు యండి పాషా , నాయకులు బత్తుల దాసు,శ్రీనివాస్ రెడ్డి ఎస్డీ ఉమర్,రమేష్ ,బాలరాజు అందోల్ మాత ట్రాక్టర్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ,కార్యదర్శులు స్వామి గౌడ్ , జావీద్,నాయకులు దేవయ్య,సుంకరి రమేష్ గౌడ్,కృష్ణ,మధుసూదన్ రెడ్డి,లింగ స్వామి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, సంజీవరెడ్డి, మీసాల రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**నారాయణపేట, విశాలభారతి:** ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు సమర్థవంతంగా పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు సూచించారు.ఓ వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు అవసరమైన పనులను కొనసాగించి బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగడం ద్వారా ఏ ప్రాంతమైన, జిల్లా,రాష్ట్రమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా పర్యటనకు తొలిసారిగా వచ్చిన సీఎస్ ఇక్కడి కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు.సమీక్షలో సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో నెలకు 6 వేల కోట్ల ఖర్చు అయ్యేదని,ఇప్పుడా ఖర్చు 23 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. జిల్లాలు పెరిగాయని, ప్రజల అంచనాలు కూడా పెరిగాయని, అన్నింటిని బ్యాలెన్స్ చేయాలన్నారు. నారాయణ పేట జిల్లా చివర్లో వచ్చిందని, సీఎం జిల్లా కావడం కలిసి వస్తుందని, చేసింది బాగుందని, చేయాల్సింది చాలా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా అభివృద్ధి కంటికి కనబడాలి అన్నారు. 3.50 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 3.50 లక్షల మంది అంటే జనాభాలో ఒక శాతమే ప్రభుత్వ అధికారులం ఉన్నామని,ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. చిన్న జిల్లా కావడం, అందులో సీఎం జిల్లాగా ఉండటంతో అభివృద్ధి పనులు వేగవంతం చేసే అవకాశం ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ఎంతో సులభ తరమైనది. రాష్ట్రంలో ఎంపిక చేసిన నాలుగు పైలెట్ మండలాలలో జిల్లాలోని మద్దూరు మండలం కూడా ఒకటి. ఈ పైలెట్ మండలంలో భూ సమస్యలకు చూపించిన పరిష్కారం అన్ని మండలాలకు వర్తిస్తుందని, ఇక్కడ నేర్చుకున్న పాఠాలే రాష్ట్రమంతా అమలు చేస్తారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే పరిష్కారం కానిది అని నిర్ధారించి తిరస్కరించాలని సీ ఎస్ సూచించారు. రైతుల నుంచి ఎలాంటి నిరాశ ఎదురు కావొద్దని, చట్టం ప్రకారం ఏది చేస్తారో, ఏది చేయరో రైతులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు.



# సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి

**నారాయణపేట, విశాలభారతి:** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని,వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం ఆయన నారాయణ పేట జిల్లా పర్యటనకు వచ్చారు.ముందుగా నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించగా కళాశాల వద్ద సీఎస్ రామకృష్ణారావుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు.మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని,పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. జిల్లాలో రెండు పెద్ద నదులు కృష్ణా, తుంగభద్ర ఉన్నాయని, జిల్లాకు వెనుక బడిన జిల్లాగా పేరు ఉండేదని చెప్పారు.పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణ పేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ముందున్నారన్నారు.చివరగా ఏర్పడిన జిల్లా కాబట్టి సమస్యలు ఉంటాయని కానీ వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి



**మద్దూర్, విశాలభారతి:** మండలంలోని సిపిఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యములో అచ్చంపల్లి గ్రామములో మంచినీటి సరఫరా లేక ప్రజలు గత నెల రోజులకు పైగా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఉన్నటువంటి బోర్లు కూడా సరిగ్గా పని చేయడం లేదు.తాగునీటి కోసం ప్రజలు పొలాల్లో ఉన్న బోర్ల దగ్గరికి వెళ్ళి తీసుకొని రావాల్సిన దుస్థితి ఏర్పడింది. కావున ఊర్లో ఉన్న బోర్లను రిపేర్ చేయించి, మిషన్ భగీరథ నీటిని సకాలంలో అందించి అచ్చంపల్లి గ్రామంలో ఏర్పడ్డ మంచి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీఓ నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.ఉషప్ప,కిచ్చి సాయప్ప, అంజి,గోవిందు లు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను

- టీడీపీ గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కీసరి నాగయ్య ముదిరాజ్



**గరిడేపల్లి, విశాలభారతి:** మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పునరువైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు *అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా *కీసరి నాగయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ. మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవ రెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు.



# ఆడబిడ్డపై వల్గర్గా మేసేజ్‌లు పెడితే తాటతీస్తా

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:** మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్ లో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని, ఇంచార్జీ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని,అనుక్షణం ప్రజల్లో ఉంటూ గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను తెలియజేయాలని,జెడ్పీటీసీ,ఎంపిటిసిలు,సర్పంచులను గెలిపించుకోవాలని,దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని,కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటామని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కీలక పాత్ర పోషించాలని,కాంగ్రెస్ పార్టీ ఘనత వల్లే ఈ రోజు మనం సన్న బియ్యం తింటున్నామని ,అంతే కాకుండా స్థానిక ఎన్నికలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్ ఉందని,ఎవరైనా సరే కాంగ్రెస్ పార్టీ లైన్ లోనే పనిచేయాలని ,అది ఎవరైనా,ఎంత పెద్ద నాయకుడైనా సరే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.



# క్రీడల్లో రాణించిన హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు

**గరిడేపల్లి, విశాలభారతి:** ఈ నెల 13, 14 వ తేదీల్లో వనపర్తి జిల్లా మోజెర్ల గ్రామంలోని, ఉద్యాన కళాశాలలో, ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సూర్యపేట జిల్లా హార్టికల్చర్ పాలిటెక్నిక్, గడ్డిపల్లి, కరీంనగర్ జిల్లా రామగిరి ఖిల్లా, ఆదిలాబాద్ జిల్లా దస్నాపూర్, నాగర్కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ లోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు అనీ కెవికె మరియు డా.గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్, గడ్డిపల్లి కలశాల సెక్రటరీ డా. ఏం. స్నేహలత తెలియజేశారు. ఈ రాష్ట స్థాయి క్రీడా పోటీలలో క్రికెట్, ఖోఖో, వాలీబాల్, టెన్నీ కాయిట్, రన్నింగ్, అథ్లెటిక్స్, క్యారమ్, చెస్ వంటి తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. డా. గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, గడ్డిపల్లి, సూర్యాపేట జిల్లా నుంచీ పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు క్రీడల్లో సరుకుగా పాల్గొని క్రికెట్, వాలీబాల్, రంగోలి, ఫోక్ డాన్స్, క్విజ్, స్కిట్, డిబేట్, అథ్లెటిక్స్ అయిన లాంగ్ జంప్, షాట్ పూట్, రన్నింగ్ 100, 200 మరియు 400 మీటర్ల పరుగులో మొదట బహుమతి పొందారు. కోకో, క్యారమ్, టెన్నీ కాయిట్, చెస్, దేశ భక్తి గీతం, పోస్టర్ ప్రదర్శన లో రెండవ బహుమతి పొందారు. ఆనంతరం ఉత్తమ ప్రదర్శన కనబరిచిన గడ్డిపల్లి, ఉద్యాన పాలిటెక్నిక్ కు ఓరల్ ఛాంపియన్షిప్ 2025 గా గెలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, డీన్ ఆఫ్ హార్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. జె. చీన పాల్గొని చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు, ఆనంతరం గెలిసిన విద్యార్థులకు బహుమతులను ను బహుకరించడం జరిగింది. ఈ రోజు గడ్డిపల్లి, డా. గంటా గోపాల్ రెడ్డి ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో, విజయోత్సవ ర్యాలీ మరియు అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను కెవికె మరియు కళాశాల సిబంది అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన కళాశాల ఇంచార్జి మరియు కేవికే, శాస్త్రవేత్త సి.హెచ్.నరేష్, శాస్త్రవేత్తలు డి.ఆదర్శ్, ఎ.కిరణ్, టి.మాధురి, ఎన్.సుగంధి, ఆఫీసు సూపరిండెంట్ బి. ఉప్పేందర్, కలశాల ఆఫీసు సిబంది బి . సౌమ్య, డి. హర్షిణి, కృష్ణ మరియు 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# బడిబాట కార్యక్రమం

- ఎం ఈ ఓ పానుగోతి ఛత్రు నాయక్

**గరిడేపల్లి, విశాలభారతి:** మండలంలోని కల్మల్ చెర్వు గ్రామంలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ పానుగోతు ఛత్రునాయక్ పాల్గొన్నారు. బడి ఈడు పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు (ఉచిత పాఠ్యపుస్తకములు, నోట్ పుస్తకములు, వర్క్ బుక్కులు, మధ్యాహ్న భోజనము, వారానికి మూడు గుడ్లు, ఉచిత ఏకరూప దుస్తులు, రాగి జావా, ట్రాన్స్పోర్ట్ అలయన్స్ మొదలగు) కల్పిస్తుందని అంతేకాకుండా ప్రభుత్వ శిక్షణ పొందిన క్వాలిఫైడ్ టీచర్లు పాఠశాలలో అందుబాటులో ఉన్నారని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు రవి, శ్రీను, నాగయ్య , పిడి సైదిరెడ్డి, పుష్పలత విజయలక్ష్మి , రేణుక సిఆర్ పి అశోక్ కుమార్, గ్రామస్తులు గిరి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు అవగాహన

- కేవికే గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్



**గరిడేపల్లి, విశాలభారతి:** మండలంలోని రేగులగడ్డ తండాలో గురువారం నాడు భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రంగడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అయిన ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఎండాకాలం తొలకారి వర్షాలకి లోతన వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. తర్వాత రైతులకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివారించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు బి. శ్రీనివాస్ , డి . నారాయణ, ఎస్. లింగయ్య, బిక్షం మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమలు బ్యూటీ రేటు అదరగొడుతుందిగా!

ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారు. ఒక వారం ఒకరు విజేతగా నిలిచి స్టార్ అయితే, మరోవారం ఇంకొకరు స్టార్ అవుతాయి. అందుకే ఇండస్ట్రీలో ఎవరెప్పడు క్లిక్ అవుతారో, ఎవరికెప్పడు ఎలాంటి స్టార్‌డమ్ వస్తుందో ఎవరూ చెప్పలేరు. కొంతమంది ఎన్నేళ్లు కష్టపడినా క్లిక్ అవకపోతే, మరికొందరికి మాత్రం ఫేమ్ వచ్చి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోతుంటారు. ప్రేమలు సినిమాలో నటించిన మమిత బైజు కు కూడా ఇలాంటి అదృష్టమే పట్టుకుంది. ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన మమిత ప్రస్తుతం తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటిస్తోంది. వరుసపెట్టి సినిమాలు చేస్తున్న అమ్మడు, క్రేజ్ ఉన్నప్పడే క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో తన రెమ్యూనరేషన్ ను కూడా బాగా పెంచిందని వార్తలు వినిపిస్తున్నాయి. మలయాళ ఇండస్ట్రీలో ముందుగా ఎన్నో సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిన మమితకు ప్రేమలు సినిమా మంచి క్రేజ్ ను తెచ్చిపెట్టింది. ఆ సినిమా వల్లే అమ్మడికి పలు భాషల్లో అవకాశాలొస్తున్నాయి. ప్రస్తుతం మమిత టాలీవుడ్ లోని అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న డ్యూడ్ సినిమాతో పాటూ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ లో కూడా నటిస్తోంది. ఇంతకుముందు ఒక్కో సినిమాకు రూ. 50 లక్షలు లోపే ఛార్జ్ చేసిన మమిత, ఇప్పుడు డ్యూడ్ కోసం రూ.75 లక్షలు తీసుకుంటుందట. విజయ్ తో చేస్తున్న జననాయగన్ సినిమాకైతే ఏకంగా మమిత రూ. 1 కోటి ఛార్జ్ చేస్తుందని సమాచారం. ఈ రెండూ సినిమాలూ మంచి టాక్ తెచ్చుకుని హిట్ గా నిలిస్తే మమిత క్రేజ్ మరింత పెరగడం ఖాయం. అప్పుడు ఈ రెమ్యూనరేషన్ ను మమిత ఇంకా పెంచే అవకాశాలున్నాయి.



# వీరమల్లు కోసం కీరవాణి హై వోల్టేజ్ సర్ ప్రైజ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా ఇంకా సరైన సాలీడ్ హైప్ క్రియేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. క్రిష్ జాగర్లమూడి మొదలైన ఈ సినిమా జ్యోతిక్రిష్ణ డైరెక్షన్‌లో ముగుస్తోంది. ఇక సూర్య మూవీస్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా, మొఘల్ చక్రవర్తుల నేపథ్యంలో ఓ యోధుడి కథను చెప్పనుంది. ఈ సినిమా షూటింగ్ ఆలస్యం కారణంగా ఎన్నోసార్లు వాయిదా పడినప్పటికీ, ఇప్పడు జూన్ 13 విడుదలకు సిద్ధమవుతోంది. 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి తాజాగా ఓ ఎలివేషన్ సాంగ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్నట్లు సమాచారం. "ప్రళయకాల రుద్రుడల్లే..." అనే లిరిక్‌తో మొదలయ్యే ఈ పాట సినిమాకే హైలైట్ అవుతుందని టాక్ నడుస్తోంది. ఈ సాంగ్‌ను ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి స్వయంగా పాడటం విశేషం. రాంబాబు గోసాల రాసిన సూపర్ లిరిక్స్‌తో ఈ పాట, పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసేలా ఉంటుందని అంటున్నారు. ఈ పాట త్వరలో విడుదల కానుందని, ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఎంఎం కీరవాణి సంగీతం అందించిన సినిమాలు ఎప్పడూ కూడా ఆడియన్స్‌కు మరపురాని అనుభూతిని అందిస్తాయి. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాల్లో ఆయన సంగీతం సినిమాకు ఎంతో బలాన్ని చేకూర్చింది. ఇప్పడు 'హరిహర వీరమల్లు'లోనూ ఆయన సంగీతం సినిమా స్థాయిని మరో లెవెల్‌కు తీసుకెళ్తుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఈ సాంగ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు, ఈ పాట సినిమా ట్రైలర్‌తో పాటు విడుదలైతే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందని ఆశిస్తున్నారు. ఇక 'హరిహర వీరమల్లు' సినిమా నైజాం రైట్స్‌ను మైత్రి మూవీ మేకర్స్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో నిర్మాణం జరుగుతుండగా, నైజాం ఏరియాలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఉందని టాక్. ఈ సినిమా కథ 17వ శతాబ్దంలో మొఘల్ రాజుల కాలంలో సాగుతుందని, పవన్ కళ్యాణ్ ఓ ధైర్యవంతుడైన యోధుడి పాత్రలో కనిపించనున్నాడని అంటున్నారు. ఈ సినిమాలో బాబీ సింహా, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా భారీ స్థాయిలో ఉంటాయని, ఇది పవన్ కళ్యాణ్ కెరీర్‌లో మరో రికార్డ్ గా నిలుస్తుందని టాక్ నడుస్తోంది. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఓపెనింగ్స్ అందుకుంటుందో చూడాలి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.